## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 5 | volume: 1 , Issue: 5 | శనివారం 2.08.2025 పేజీలు : 8 వెల : 3.00


## రాష్ట్రానికి మరో మణిహారం

- యాదాద్రి పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ జాతికి అంకితం...
- ఇప్పటికే రెండో యూనిట్ ను గత ఏడాదిలో సీఎం రేవంత్ రెడ్డి జాతికిఅంకితం చేశారు...
- ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన...




రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను ప్రభుత్వం చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. 34,500 కోట్లతో నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్ల నిర్మాణాన్ని చేపట్టింది. దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో అతిపెద్దదైన యాదాద్రి పవర్ ప్లాంట్.. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో కాంతులు విరజిమ్మనుంది. ప్లాంట్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సందర్శించి అధికారులతో ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. దశల వారీగా పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తినీ ప్రభుత్వం జాతికి అంకితం చేస్తోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ లు పవర్ ప్లాంట్ ను సందర్శించారు. మొదటి యూనిట్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జాతికి అంకితం చేసి కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్ చేశారు. ఇప్పటికే రెండో యూనిట్ ను గత ఏడాది డిసెంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. ప్లాంట్ లో రెండు యూనిట్లను వాడకంలోకి తీసుకురాగా.. 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. జెన్ కో అధికారులు పవర్ ప్లాంట్ పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## లోక్‌సభలో పదో రోజూ ఆగని ఆందోళనలు



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులవుతున్నా లోక్‌సభ లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. బీహార్ లో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రతిపక్ష సభ్యులు పట్టించుకోకపోవడంతో సభను ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కంటిన్యూ చేశారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. దాంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభం కానుంది. అయితే లోక్‌సభలో 10వ రోజూ కూడా ఎలాంటి చర్చ జరగకపోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కాన్స్టిట్యెన్సీస్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు - 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు - 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు - 2024 ఉన్నాయి.

## ఆత్మహత్యలకు నిలయంగా దుర్గం చెరువు



హైదరాబాద్ : దుర్గం చెరువు ఆత్మహత్యలకు నిలయంగా మారుతోంది.. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి కేంద్రంగా ఆత్మహత్యలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.. గత నెల రోజుల వ్యవధిలో దుర్గం చెరువులో దూకి ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారు.. మరొకరిని పోలీసులు రక్షించారు. ఈ క్రమంలోనే.. తాజాగా.. హైదరాబాద్‌లోని మాదాపూర్ దుర్గం చెరువులో ఓ వ్యాపారి మృతదేహం లభ్యమవ్వడం కలకలం రేపింది. మృతుడు సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన చంద్రేష్ జైన్‌గా పోలీసులు గుర్తించారు. చంద్రేష్ జైన్ పై గురువారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. గురువారం అతను దుర్గం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## చెట్లతోనే మానవాళి మనుగడ



నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ని ఏకో పార్కులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఆర్ పి ఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టి జి ఎస్ పి 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 25 వేల మొక్కలు నాటాలని లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులుహూ పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఏపీఓ వసంతరావు, ఏ పి డి వెంకటనారాయణ, ఎఫ్ ఆర్ ఓ లు, ఎఫ్ డి ఓ లు, రేంజర్లు, ప్రజా ప్రతినిధులు, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మరియు సంబంధిత అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 70 దేశాలకు అధిక టారిఫ్‌తో షాకిచ్చిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధిక సుంకాలను విధిస్తూ దాదాపు 70 దేశాలకు షాక్ ఇచ్చారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టారిఫ్‌ను తగ్గిస్తూ ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్నారు. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. సిరియాపై అత్యధికంగా 41 శాతం టారిఫ్ విధించారు. వివిధ దేశాలపై టారిఫ్‌ను భారీగా పెంచారు. కెనడా నుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35 శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ప్రస్తుతం ఉన్న పది శాతానికి 40 శాతాన్ని జత చేశారు. భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్, పాకిస్థాన్‌పై పది శాతం తగ్గించారు. ఆ దేశంపై 29 శాతంగా ఉన్న పన్నును 19 శాతానికి తగ్గించారు. జాబితాలో లేని దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై 10 శాతం సుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో వెల్లడించారు. పరస్పర సుంకాలను సవరించడానికి, వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు ప్రకటించారు. ఈ సవరించిన టారిఫ్‌లు ఏడు రోజుల్లో అమల్లోకి రానున్నాయి. భారత్, కెనడా దేశాలకు చెందిన దిగుమతులపై విధించిన టారిఫ్ మాత్రం నేటి నుంచి అమల్లోకి వస్తుందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

## నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల




- **ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ...**
- **సెప్టెంబర్ 9న నూతన ఉప రాష్ట్రపతి కోసం ఎన్నిక...**
- **అదే రోజు లెక్కింపు, ఫలితాల ప్రకటన...**

నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదల, 21న నామినేషన్ దాఖలుకు చివరి తేదీ, 22న స్క్రూటినీ ఉంటుంది. ఆగస్టు 25వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేసినట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు.

## తహసీల్దార్ షేక్ కరీం సేవలు అభినందనీయం ...



**నార్సింగి ఆగస్టు 1**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

ప్రజలతో ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేసిన తహసీల్దార్ షేక్ కరీం నిజాయితీగా పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారని కలెక్టర్ రాహుల్ రాజ్ అభినందించారు. నార్సింగి తహసీల్దార్ షేక్ కరీం పదవి విరమణ సభకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగి తహశీల్దార్ గా షేక్ కరీం ఉత్తమ అధికారిగా, విధుల పట్ల అంకిత భావంతో పని చేశారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిజాయితీగా పనిచేశారని అభినందించారు. మంచి అధికారిని ప్రజలు ఎప్పుడు గుర్తించుకుంటారన్నారు.అందరికీ అందుబాటులో ఉంటూ భూ సమస్యలు ఉన్న వారికి తన పరిధి సమస్యను వెంటనే పరిష్కరిస్తూ, ఇతర సమస్యలకు తగు సూచనలు చేస్తూ సేవలను అందించారని ప్రశంసించారు. షేక్ కరీం ఉద్యోగ విరమణ పొందడం బాధాకరమని, తన శేష జీవితం కుటుంబ సభ్యుల నడుమ అష్టైశ్వర్యాలతో, ఆయుర ఆరోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన తాసిల్దార్ షేక్ కరీం ను జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు,ఆర్డీవో జయచంద్ర రెడ్డి , వివిధ మండలాల తహసీల్దార్ లు, నార్సింగి ఆర్ఐ శ్రీధర్, మేఘన, సర్వేయర్ శ్రీకాంత్, నాయకులు మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, బిజెపి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాబు, మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్, తదితరులుపాల్గొన్నారు.

## పి.ఎచ్.సి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు....




**-డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలోని పి.ఎచ్.సి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఆసుపత్రిలో అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి , డాక్టర్ , వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ గా వస్తున్నరా.. లేదా అడిగి తెలుసుకున్నారు. రోజు కి ఓపి గా ఎంత మంది వస్తున్నారని తెలుసుకున్నారు. మందులు అన్ని అందుబాటులో ఉన్నాయ అని అడిగారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ కి మెడిసిన్ బయటికి వచ్చి ఏమైనా పంపిస్తున్నారా అని అడిగి తెలుసుకొని , గత నెల , ఈ నెలలో ఎన్ని ఈ డిడి లు ఎన్ని అని అడిగిన అనంతరం ఈ ఆసుపత్రి లో ఎన్ని నార్మల్ డెలివరీ లు జరిగాయని , ఇక్కడ నుండి మన జిల్లా ఆసుపత్రికి ఎన్ని కేసులు డెలివరీకి పంపించారని అడిగి అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ అయినా గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ ఆసుపత్రి లో డాక్టర్స్ , సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారు , వైద్య సదు పాయాలు ఎలా ఉన్నాయని అడిగి డాక్టర్లు చాలా బాగా చూసుకున్నారు సర్ ఎటువంటి ఇబ్బంది జరగలేదు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేదు వాక్సిన్ కూడా వెంటనే వేశారు. ఆసుపత్రికి మళ్లీ ఒకసారి వచ్చి చెకప్ చేయించుకోమని కాల్ కూడా చేశారని పేషెంట్చెప్పారు.

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**-వంటగదిలో పాలు పొంగించిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య....**
**-లబ్ధిదారులకు పట్టుబట్టలతో పాటు యాటపోతు బహుమతి....**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పర్యటించారు. ఆత్మకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో వేముల అరుణ ఉపేందర్ యొక్క ఇందిరమ్మ ఇళ్లను గృహ ప్రవేశం చేసి వారికి పట్టు బట్టలు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం యాట పోతును బహుమతిగా అందజేశారు. గృహప్రవేశం చేసి ప్రత్యేక పూజా నిర్వహించారు. ఆ తర్వాత ఇల్లును సందర్శించి వంటగదిలో పాలు పొంగించారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్నిఏళ్లుగా ఇల్లు కట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రావడంతో చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీర్ల ఆయిలయ్యకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులుపాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి...



**లబ్ధిదారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం రోజు భువనగిరి మండలం కూనూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏ ఏ దశలో ఉన్నాయని ఎంపిడిఓ ని అడిగి తెలుసు కున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనుల జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి ఉపయోగించే ఇసుక , ఇటుక లని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు ఇసుక , సిమెంట్ , స్టీల్ , ఇటుక వంటివి రేట్లు మాట్లాడి తక్కువ ధరలకే ఇప్పిస్తున్నారని అని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు 'ముఖం' చూపించాల్సిందే...




**-జిల్లా విద్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసిన రాష్ట్ర విద్యాశాఖ...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇక ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్)) హాజరు అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈఓలు ఆయా ఎంఈఓలు , హెచ్ఎంలను గురువారం ఆదేశించారు. గత ఏడాది ఫిబ్రవరినుంచి రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా టీచర్ల ముఖగుర్తింపు హాజరును అమలు చేస్తున్నారు. అక్కడ విజయవంతం కావడంతో నేటి శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా , హనుమకొండ , వరంగల్ , ఇతర జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ , జిల్లా పరిషత్ , కేజీబీవీలు , మోడల్ స్కూల్స్ , యూఆర్ఎస్ , టీజీఆర్ఈఐఎస్లలో అమలు చేయనున్నారు.డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా..ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్) యాప్ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా హెచ్ఎంలు , టీచర్ల , నాన్ టీచింగ్ ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు అమలు చేయనున్నారు. హెచ్ఎంలు తమ సెల్ఫోన్లోని డీఎస్ఈ యాప్లో టీచర్ మా డ్యూల్ టీచర్లకు , నాన్టీచింగ్ మాడ్యూల్లో నాన్టీచింగ్ సిబ్బందికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఫొటో తీసి వారి వివరాలు , పాఠశాల సమయం తదితర వివరాలు అప్లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక టీచర్లు , నాన్టీచింగ్ సిబ్బంది తమతమ సెల్ఫోన్లలో సంబంధిత యాప్లో ఇక ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకోవచ్చు. నేటి నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. జియోట్యాగింగ్ను కూడా ఇస్తారు. పాఠశాలలోనే ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సి. ఒకవేళ సెలవు పెడితే తప్పనిసరిగా యాప్లో రిక్వెస్ట్ పెట్టుకోవాల్సి ఉంటుంది. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు డీఈఓలకు డెమో ఇచ్చినట్లు సమాచారం. విద్యార్థులకు ఇప్పటికే ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నప్పటికీ కొన్ని పాఠశాలల్లో అమలుచేయటంలేదు. ఇందుకు పలు కారణాలు చూపుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల వేళలు ఇలా.పీఎస్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు , యూపీఎస్లు , హైస్కూళ్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటలవరకు పని వేళలున్నాయి. టీచర్లు ఉదయం నిర్దేశించిన సమయం కంటే ముందుగానే , సాయంత్రం విధుల సమయం ముగిశాక అంటే రోజుకు రెండు సార్లు ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సింటుంది.ఇప్పటికే కలెక్టర్ ప్రతీరోజు సమీక్ష..నల్లగొండ జిల్లాలో ఇప్పటికే విద్యార్థులకు తీసుకుంటున్న ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ను జిల్లా కలెక్టర్ ప్రతీరోజు సమీక్షిస్తున్నారు. హాజరు తక్కువగా ఉన్న పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పుడు టీచర్ల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ను సైతం కలెక్టర్ ఏరోజుకారోజు పర్యవేక్షించే అవకాశం ఉంది. మరోవైపు డీఈఓ కార్యాలయాల్లో డ్యాష్ బోర్డులు ఏర్పాటు చేస్తారు. డీఈఓలు కూడా టీచర్ల అటెండెన్స్ను పర్యవేక్షిస్తారు.డుమ్మలకు చెక్ పడినట్లేనా..?విధులకు డుమ్మా కొట్టే కొందరు టీచర్లకు ముఖగుర్తింపు హాజరుతో చెక్పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. జిల్లా కేంద్రాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే టీచర్లు కొందరు సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదనే ఆరోపణలున్నాయి. ఆలస్యంగా వెళ్లడం , సాయంత్రం నిర్దేశించిన సమయం కంటే ముందే వెళ్లి పోవడంలాంటివి జరుగు తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రం నుంచి ఇతర జిల్లాలకు రైలు , బస్సుల ద్వారా , గ్రామీణ ప్రాంతాలకు షటిల్ సర్వీస్ చేసే టీచర్లు ఉన్నారు. ఈ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్తో వారికి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. డీఈఓ లతోపాటు హైదరాబాద్లోని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ అటెండెన్స్పై ప్రతీరోజు పర్యవేక్షిస్తారు. నేటినుంచి పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ , కొందరు ఉపాధ్యాయుల డుమ్మాలకు చెక్ పడినట్లే..విద్యార్థులకు ఉపయోగిస్తున్న , డీఎస్ఈ యాప్నే వినియోగం , నాలుగు రోజు పాటురిజిస్ట్రేషన్కు అవకాశం , ప్రభుత్వ స్కూల్స్ , కేజీబీవీలు , మోడల్ స్కూల్స్ , యూఆర్ఎస్ , సాధారణ గురుకులాల్లోనూ అమలు చేయనున్నట్లు డీఈఓ , కలెక్టర్లు ప్రతీరోజు పర్యవేక్షణచేయనున్నారు

## వేములవాడ పట్టణంలో నిరంతరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం..



**-ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను అందేలా చూస్తాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూం మధు...**
**వేములవాడ , ఆగస్టు 01 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ట ఆత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ పట్టణ సాయి నగర్ 12వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూం మధు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము మధు అన్నారు, ఈ ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఎగోలపు శ్రీనివాస్, ఖమ్మం గణేష్, బొంతల హరీష్, మరియు మున్సిపల్ అధికారి అర్జున్, తదితరులుపాల్గొన్నారు.

## మూగ జీవాలకు మూతి వాపు నివారణ టీకాలు...



**-వ్యాక్సినేషన్ నరళిని వరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో బ్లూటాంగ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ సరళి ని పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత నీలినాలుక , మూతి వాపు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా చొల్లేరు గ్రామంలో గొర్రెల కాపరి అయిన లక్ష్మయ్య గొర్రెలకు టీకా పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఎన్ని గొర్రెలు ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. ఇప్పటి వరకు గొర్రెలకు ఏమైనా రోగాలు వచ్చాయా అని అడిగి..అన్ని గొర్రెలకు టీకాలు వేయించాలని కోరారు. ప్రభుత్వం వ్యాక్సిన్ ను ఉచితంగా ఇస్తున్నందున గొర్రెలకు టీకా వేయించాలన్నారు. పశువైద్య డాక్టర్లు సకాలంలో వచ్చి వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## జేఎన్ఎస్ లో తాత్కాలికంగా తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు నిర్ణయం



**-స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి...**
**హనుమకొండ ఆగస్టు 01(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలోని సదుపాయాలు, వసతులను కల్పించి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఇక్కడే తాత్కాలికంగా ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నామని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు,మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ స్నేహ శబరీష్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, ఇండోర్,అవుట్ డోర్ క్రీడా మైదానాలను పరిశీలించి చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను గురించి అధికారులకు సూచించారు.అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని,అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు.జేఎన్ఎస్ ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్,అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు,పరికరాల ఏర్పాటుకు,అవసరమైన మరమ్మత్తులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చెయాలనీ స్పోర్ట్స్ అథారిటీ అధికారులను ఆదేశించారు.ఆగస్టు నెలలోనే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రారంభించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్,స్పోర్ట్స్ అథారిటీ, కుడా,మున్సిపల్ అధికారులు, నాయకులు, కోచ్ లు తదితరులుపాల్గొన్నారు.

## అర్హత గల చేనేత కార్మికుల జాబితాను సిద్ధం చేయాలి....



**–బ్యాంకర్లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమీక్ష సమావేశం....**

**చేనేత కార్మికుల వ్యక్తిగత రుణమాఫీ పథకంలో బ్యాంకులలో తీసుకున్న రుణాల వివరాలను సేకరించాలి....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికుల వ్యక్తి గత రుణమాఫీ పథకంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని చేనేత కార్మికులు ఏప్రిల్ 1 , 2017 నుంచి మార్చి 31, 2024 వరకు 39 బ్యాంకులలో తీసుకున్న రుణాల వివరాలను సేకరించి అర్హత గల కార్మికుల జాబితాను సిద్ధం చేయడం జరిగింది. ఇట్టి జాబితా ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 2380 చేనేత కార్మికులు రూ. 19.24 కోట్ల రుణమాఫీకి అర్హత సాధించారు. ఈ జాబితాను ఈ రోజు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి , రాష్ట్ర స్థాయి కమిటీకి నివేదించడం జరిగింది. ఈ జిల్లాస్థాయి సమావేశంలో పద్మ , ఆర్.డి.డి , (హెచ్.టి) , హైదరాబాద్ నర్మద జిఎం , డీసీసీబీ , నల్లగొండ కె.శివ రామ కృష్ణ లీడ్ డిస్టిక్ మేనేజర్ , (ఎల్ డి ఎం) , యాదాద్రి భువనగిరి, ప్రవీణ్ కుమార్ , డి సి ఏ ఓ , డిడిఎం , ఎన్ ఏ బి ఏ ఆర్ డి , యాదాద్రి , శ్రీనివాస్ ఏడి హ్యాండ్లూమ్స్ తో పాటు సిబ్బంది పాల్గొనడంజరిగింది.

## మాదాపూర్ దుర్గం చెరువులో వ్యక్తి మృతదేహం లభ్యం



**–ఆర్థిక ఇబ్బందులు మానసిక ఒత్తిడితో ఆత్మహత్య...**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 1 మన వార్త ప్రతినిధి అంతోని** :మాదాపూర్ దుర్గం చెరువులో ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడిని సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన వ్యాపారవేత్త చంద్రేష్ జైన్ (34)గా పోలీసులు గుర్తించారు. అల్వాల్ పోలీస్ స్టేషన్లో చంద్రేష్ జైన్ అదృశ్యమైపోయాడని కుటుంబసభ్యులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మాదాపూర్ దుర్గం చెరువులో ఆయన మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చెరువులోంచి బయటకు తీశారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో, తండ్రి మరణం తరువాత ఆర్థిక ఇబ్బందులు, వ్యాపార నష్టాలు చంద్రేష్ జైన్ ను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేశాయని, దాంతోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని మాదాపూర్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. స్థానిక ప్రజలు ఈ సంఘటనతో దిగ్భ్రాంతికి గురయ్యారు. కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కై చలో ఢిల్లీ....



**–బీసీలకు పిలుపునిచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**–బిఆర్ఎస్ బిజెపి పార్టీలను డిల్లీలో బొంద పెట్టాలి...**

**–జంతర్ మంతర్లో మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలతో ధర్నా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈనెల ఆగస్టు 5 , 6 , 7వ తేదిలల్లో ఢిల్లీలో జరగబోయే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రం నుండి పెద్దఎత్తున్న బీసీ బిడ్డలు తరలిరావాలని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు విద్య ఉ ద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లను కల్పించాలనే డిమాండ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ నెల 5 , 6 , 7 వ తేదీల్లో ఢిల్లీలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేయ బోతున్నామన్నారు. ఆగస్టు 5వ తేదీన ఈ సమస్య పై పార్లమెంట్ లో విపక్ష ఎంపీలతో కలసి పార్లమెంట్ వాయిదా తీర్మానం చేయిస్తామన్నారు. ఆగస్టు 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు , ఎంపీలు , ఎమ్మెల్యేలు , ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసి కేంద్రం పై ఒత్తిడి తెస్తామన్నారు. ఆగస్టు 7వ తేదీన బీసీ బిల్లు ఆమోదం కోసం అందరం కలిసి రాష్ట్రపతిని కలసి వినతి పత్రం అందజేస్తామన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఆలోచనను తెలంగాణ రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేసి తెలంగాణ రాష్ట్రన్నీ దేశంలో రోల్ మోడల్ గా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కు తుందన్నారు. ఈ తోడు దొంగలైన బిఆర్ఎస్ , బిజెపి పార్టీలను డిల్లీలో బొంద పెట్టె విధంగా బీసీ బిడ్డలు తరలిరావాలన్నారు.కావున డిల్లిలో జరగబోయే ఈ బీసీ ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర నుండి బీసీ బిడ్డలు ఢిల్లీకి పెద్ద ఎత్తున్న తరలిరావాలని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలి



**–సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాన్...**

**నిజాంపేట్, ఆగస్ట్ 1(మన వార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 లో వున్న స్థలం కబ్జా చేసి రెండు విల్లలు అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ బాచుపల్లి మండల తహసీల్దార్ ఎల్. పూల్ సింగ్ కి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ –3 బ్లాక్ నెంబర్ 21,22 వెనక ఐరా కన్స్ట్రక్షన్ ప్రక్కన వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/ 15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ – 274 లో పర్మిషన్ ను అక్కడి పత్రాలను చూపెడుతూ అక్రమ నిర్మాణలను చేపడుతున్నారు అని అన్నారు. నిజాంపేట్లో ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారింది అని అన్నారు. గతంలో సర్వే నెంబర్ – 90,94 లో ఇలానే చేశారు అని గుర్తు చేశారు. రెవిన్యూ, మున్సిపల్ అధికారులు అటి స్థలనికి వెళ్లి పరిశీలించి పనులు నిలిపివేశము అన్నారు.కానీ నిన్న రాత్రి స్లబు పనులు జరిగాయి అని స్థానిక ప్రజలు అన్నారు.కనుక వెంటనే కబ్జా అయినా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హేచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాస్తగిరి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సముదాయ సమావేశాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ...



**–నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి...**

**–జిల్లా విద్యాధికారి...**

**చిన్న శంకరంపేట ఆగస్టు 1(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం మదూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల సముదాయ సమావేశాన్ని నిర్వహించారు, జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ సమావేశాన్ని పరిశీలించారు పాఠశాల రికార్డులను పరిశీలించారు, విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు, తెలుగుకు సంబంధించిన పాఠశాల సముదాయ సమావేశాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడి సమావేశానికి సంబంధించిన విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదవడం రాయడం నేర్పించాలని అభ్యాసన ఫలితాలు వార్షిక పాఠ్య ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు, ఉపాధ్యాయులు సి ఆర్ టి రూపొందించిన డిజిటల్ బోర్డును ఉపయోగించాలని ఆయన సూచించారు, మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పిల్లలకు స్నాక్స్ కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు గత సంవత్సరం సాధించిన ఫలితాల కంటే ఈ సంవత్సరం ఎక్కువగా సాధించాలని, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు, ప్రతి ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, తోపాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## తల్లిపాల ఆవశ్యకత పై అవగాహన కల్పించిన అంగన్వాడీ సూపర్వైజర్ అంజమ్మ....



**చిన్న శంకరంపేట ఆగస్టు 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి కేంద్రం పరిధిలో ఉన్నటువంటి బాలింతల గృహాలు మరియు సంవత్సరంలోపు ఉన్న పిల్లల గృహాలను అంగన్వాడి టీచర్ నాగరాణి తో పాటు సూపర్వైజర్ అంజమ్మ సందర్శించారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ఆవశ్యకత పై వారికి అవగాహన కల్పించారు, అదేవిధంగా పిల్లల పెరుగుదల తీసుకోవలసినటువంటి పౌష్టికాహారం గురించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ అంజమ్మ తో పాటు అంగన్వాడి టీచర్ నాగరాణి, ఆశ వర్కర్లు తదితరులుపాల్గొన్నారు

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు లో ఈషా ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



**గజ్వేల్ ఆగస్టు 01 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సిద్దిపేట నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఈషా ఫ్యామిలీ రెస్టారెంట్ శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈషా ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యం వేణుగోపాల్, నాగరాజు, వేణుగోపాల్, నీరజ్, ఎస్.మహేష్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మా రెస్టారెంట్ ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా రెస్టారెంట్ లో అనుభవం కలిగిన వంట మాస్టర్ల చేత రుచికరమైన శాఖ హారం మరియు మాంసాహారం వంటకాలు చేయబడతాయని, నాణ్యతకు ఎటువంటి లోటు లేకుండా మంచి భోజనం అందిస్తామన్నారు. చిన్న పిల్లలకు ఆట వస్తువులతో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామని, ఉదయం టీ, టిఫిన్ నుండి రాత్రి బిర్యానీ వరకు ప్రతి ఒక్క రుచికరమైన ఆహార పదార్థాలు లభిస్తాయన్నారు. అలాగే గజ్వేల్ పరిసర ప్రాంతాలకు హోమ్ డెలివరీ సౌకర్యం కూడా ఉందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం చుట్టుపక్కల గ్రామాల మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు స్వాగతం తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రముఖులు,వివిధ పార్టీల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న బోయిన్పల్లి మండలం, అభివృద్ధి పనులు చేపట్టండి..



**–మండల సిపిఎం పార్టీ డిమాండ్....**

**వేములవాడ, ఆగస్టు 01 ( మన వార్తా ప్రతినిధి జాలా సురేష్ రెడ్డి )** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం గ్రామాల వారిగా చూసుకుంటే అభివృద్ధి పనులు ఎక్కడ కనబడడం లేదు. మరి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎన్నికల ముందు అభివృద్ధి పనులు చేపడతానని చెప్పి అధికారంలోకి వచ్చి రేపో, మా పో రెండు సంవత్సరాలు పూర్తి కా వ్వడానికి వస్తుంది. మరి ఇప్పటివరకు మండల కేంద్రంలో గాని, గ్రామాల వారిగా సిమెంట్ రోడ్లు, ఇతర సమస్యలు,చూసుకుంటే నూతన బ్రిడ్జిల నిర్మాణంలో గాని, రోడ్ల దుస్థితి గాని, చాలా అధ్వానంగా తయారయ్యాయి. అలాగే మండలంలో అతి ముఖ్యమైన చౌరస్తా పాయింట్ కొదురుపాక రౌండప్ బోర్డ్ చూసుకుంటే సుందరీ కరణనిర్మాణం పనులు,చేపట్టడంలోగాని మరియు మహిళలకు కొదురుపాక, వెంకట్రావు పల్లి, చౌరస్తాల వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడంలో గాని పూర్తిగా అభివృద్ధి పనుల విషయంలో చాలా అశ్రద్ధ వహిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభివృద్ధి విషయంలో దూకుడు పెంచి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపట్టాలని,పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురుజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## నార్సింగి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన గ్రేసీ బాయ్



**నార్సింగి ఆగస్టు 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండల కేంద్రంలో నూతన తహశీల్దారుగా శుక్రవారం గ్రెస్ భాయ్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల నార్సింగి లో విధులు నిర్వహించిన తహశీల్దార్ షేక్ కరీం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రేస్ బాయ్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. ఏవైనా భూ సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పరిష్కరించుకోవాలని ఎలాంటి పైరవీలకు తావీయకుండా బాధితులు నేరుగా వచ్చి తమ సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలనిహొఆమెహొతెలిపారు,

## జి.హెచ్.ఎం.సి శానిటైజేషన్ అడ్ హాక్ కమిటీ సమావేశం వెంటనే జరపాలి



**-మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్....**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 1 మన వార్త ప్రతినిధి :** మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ జి. హెచ్.ఎం.సి అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్‌ను కలసి, శానిటైజేషన్ అడ్ హాక్ కమిటీ సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి వాగ్దానం చేసినప్పటికీ కమిటీ సమావేశం ఒక్కసారి తప్ప జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మేయర్ నిర్లక్షానికి ప్రత్యక్ష నిదర్శనమని ఆరోపించారు.మేయర్ నిర్లక్ష్యం వల్ల భాగ్యనగర ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.రాంకీకీ కోట్ల రూపాయలు కట్టిపెడుతున్నా మేయర్ చోద్యం చూస్తున్నారని ఆయనవిమర్శించారు.సి.ఎన్.డి సేవలను సక్రమంగా వినియోగించకపోవడం పై ఆందోళన వ్యక్తం చేశారు.స్వచ్ఛ ఆటోలలో మాఫియా నడుస్తున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవట్లేదని అన్నారు.తక్షణమే కమిటీ సమావేశం నిర్వహించి శానిటైజేషన్ సమస్యల పరిష్కారానికి సరైన నిర్ణయాలు తీసుకోవాలని కార్పొరేటర్‌హా్రశవణ్ కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ...



**-నన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది..**

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**

**పెబ్బేరు.ఆగస్టు01 (మన వార్త ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించలేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని,సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి,ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో చాలా కాలం తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తోందని తెలిపారు.సన్నవడ్లు పండించే రైతులం దరికీ బోనస్ ఇవ్వడంతో పాటు రెండు లక్షల రుణమాఫీ కూడా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి అలిసిపోయారే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు.కారు, ట్రాక్టర్ ఉందని రేషన్ కార్డు కోత పెట్టవద్దని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు.ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు.కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ...ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని,ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ,కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు,అధికారులు,ప్రజాప్రతినిధులు,రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ బాల్ రాజ్ గౌడ్ కు సన్మానం



**గజ్వేల్ ఆగస్టు 01 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం స్తానిక రామాలయంలో ఎవి న్యూస్ నేటితరం దినపత్రిక జర్నలిస్ట్ బాలరాజ్ గౌడ్ కు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ నాయకులు గంప శ్రీనివాస్, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు అని జర్నలిస్ట్ గా విశేష సేవలు అందిస్తూ అందరి అభిమానం సంపాదించుకున్న జర్నలిస్ట్ బాలరాజు గౌడ్ కు చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్...



**-బునాదిగాని కాల్వ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున వాటర్ ప్లాంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలో సమీపంలో బునాది గాని కాల్వ పనులను నాయకులతో అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నసిరిసిల్ల జిల్లాలోని పలు రెస్టారెంట్లలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు



**-వేములవాడలోఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని ప్రముఖ హెూటల్ సీజ్ మరియు 30 వేల రూపాయల భారీ జరిమానా...**

**వేములవాడ, ఆగస్టు 01 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి).** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ తర్వాత ఉన్నతాధికారులు మరియు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి.రోహిత్ రెడ్డి , ఎస్ . శ్రీషిక పి.స్వాతి, వి.అంకిత్ రెడ్డి లతో కూడిన బృందం వేములవాడ మండల కేంద్రంలో గల తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే మరియు ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె మరియు దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను, కుళ్లిపోయిన ఉడికిన గుడ్లు మరియు హానికర రసాయనాలతో కూడినటువంటి కృత్రిమ రంగులను బిరియాని మరియు ఇతర ఆహార తయారీకి ఉపయోగించడం,గుర్తించడం జరిగింది. రెస్టారెంట్ నందు 20 వేల 500 రూపాయల విలువ గల సుమారు 70 కిలోల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన టీ పౌడర్ మరియు ఇతర ముడి సరుకులు, లేబుల్ డిఫెన్స్ కలిగినటువంటి కాజు, మసాలా పొడులు, మిగిలి ఉంచిన బిర్యాని, మరియు ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హెూటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్ఫోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది, మరియు ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా మునిసిపల్ అధికారుల సమన్వయంతో హెూటల్ నందు పూర్తిగా అపరిశుభ్ర వాతావరణ ఉన్నందున మరియు ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 మున్సిపల్ చట్టం 2019 ని ఉల్లంఘించినందుకు గాను వేములవాడ మున్సిపల్ అధికారులచే 30 వేల రూపాయల జరిమానా విధించి రెస్టారెంట్ ను సీజ్ చేయించడం జరిగింది. అదేవిధంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల రుచి హెూటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం, ఫుడ్ హ్యాండ్ లెట్స్ గ్లౌజ్ మరియు హెయిర్ క్యాప్స్ ధరించకపోవడం, పండిన ఆహారంపై మూతలు కప్పకపోవడం, ఈగలతో కూడిన ఆహారం ఉండడం, మూతలతో కూడిన డస్ట్ బిన్స్ వాడకపోవడం, పెస్ట్ కంట్రోల్ లేకపోవడం, స్టోర్ రూమ్ లో వంటకు ఉపయోగించేటువంటి నాణ్యతలేని ముడి సరుకులు ఉండడం, కుళ్ళిపోయిన ఫంగల్ ఇన్ఫెస్టేడ్ కాలిఫ్లవర్ క్యారెట్ మరియు ఇతర కూరగాయలు ఆహార తయారీకి ఉపయోగించడం మరియు కాలం చెల్లిన ముడి సరుకులు, హెూటల్ యాజమాన్యం కలిగి ఉండాల్సినటువంటి తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడం తో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం 2006 ఉల్లంఘించినందుకు గాను, వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిత ఆహార పదార్థాల శాంపులను సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ లో గల ల్యాబ్ కు పంపించడం జరిగింది. అదేవిధంగా వెయ్యి రూపాయల విలువగల 5 కిలోల పురుగులతో కూడిన మైదాపిండి, కుళ్లిపోయిన కూరగాయలు, కాలం చెల్లిన ముడి సరుకులను ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది,అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**-ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...**

**-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**

**-పెబ్బేరు.ఆగస్టు01 (మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల,పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు,గంధం రంజిత్, దయాకర్ రెడ్డి,వడ్డే అంజి, బూరమోని రాములు యాదవ్,మాజీ కౌన్సిలర్ అక్కమ్మ,మండల నాయకులు కర్యకర్తలుపాల్గొన్నారు.ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు పట్టణంలో రేషన్ కార్డుల పంపిణీ అనంతరం పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని,ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.బీఆర్ఎస్,పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధిని చాటుకుని 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుపరిస్తే అది చూసి ఓరోలేని బీఆర్ఎస్ నాయకులు అర్థం పర్థం లేని మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని,తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు దయ్యాలు వేదాలు వర్ణిస్తున్నట్లు ఉంది.కేసీఆర్ కూతురు కవిత మా పార్టీలో దయ్యాలు ఉన్నాయని చెప్పారు.ఆ దయ్యాలను వెళ్ళగొట్టు తల్లి మీ పార్టీలో ఆ దయ్యాలు పోతే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. స్వాతంత్రం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిన తర్వాత కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి దళితులు ముఖ్యమంత్రి చేయలేదు కేసీఆర్ క్యాబినెట్లో ఉపముఖ్యమంత్రి ఉంటే తీసివేయడం జరిగింద.బీసీ మంత్రి ఈటల రాజేందర్ ను తీసివేయడం జరిగింది.అలాంటి నీచమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది, మా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు జడ్పిటిసిలకు ఎంపిటిసి లకు సర్పంచులకు అందరికీ సముచిత స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ,మీ బీఆర్ఎస్ పార్టీలో మంత్రులకు సీఎంను కలవడానికి అవకాశం లేకుండే, మా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలు కూడా సీఎం కలవడం జరుగుతుంది. మా ప్రభుత్వం వచ్చాక గడిలో ఉన్న దాని ప్రజాభవన్ గా చేయడం జరిగిందని గత మీ ప్రభుత్వంలో గోర్లు, బర్లు అంటూ కులాలను విడదీసే విధంగా చేశారని ఎంతో కష్టపడి చదువుకున్న యువకులను హమాలి పని చేసుకోమని అవమానించిన ఘనత మాజీ మంత్రికే దక్కిందని ఆయన విమర్శించారు.గత ఎన్నికల్లో ఎక్కడి నుంచో వచ్చి వనపర్తి నియోజకవర్గంలో ప్రజలు ఓటుతో గెలిపిస్తే ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘనత మాజీ మంత్రికే దక్కుతుందని అలాంటివారికి వనపర్తి లో స్థానం లేదని ఆయన విమర్శించారు.

## మహిళా శక్తి భవన పనులను పరిశీలించిన సెర్ప్ డైరెక్టర్ నవీన్ కుమార్....




**-జిల్లా మహిళా సమాఖ్య నూతన భవనాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా శక్తి భవనం పనులను ఈ రోజు సెర్ప్ డైరెక్టర్ నవీన్ కుమార్ పరిశీలించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్ , నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య నూతన భవనాన్ని ఆయన సందర్శించి , అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ సురేష్ , అడిషనల్ డీఆర్డీఓ , జంగారెడ్డి , సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్ రావు , సెర్ప్ డీపీఎం కరుణాకర్ , డీఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## కొరేం అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాలవారోత్సవాలు



**–వేములవాడ ఆగస్టు 01 ( మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్ కుమార్)**

**వేములవాడ ఐసీడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు** బోయినపల్లి మండలం కోరేం గ్రామంలో బోయినపల్లి సెక్టర్ అంగన్వాడి కేంద్రం కోరేం2 లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ టీచర్ రమ ఆద్వర్యంలో గర్భవతులకు బాలంతలకు కిశోర బాలికలకు మరియు మహిళలలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది ఇందులో బాగంగా పిల్లలకు అన్నప్రసన్న కార్యకమం నిర్వహిచండం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఏం శ్యామల గ్రామ కార్యదర్శి రవి ఆశా వర్కర్స్ శ్రీలత కల్పన ఆంగన్వాడి టీచర్ జవ్వాజి రమ ఏఎల్ఏంఎస్సీ కమిటి సభ్యురాలు ఎముండ్ల హేమలత కిశోర బాలికలు వేల్పుల వందన తదితరులు పాల్గోనడం జరిగింది.

## అనుపురం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**వేములవాడ ఆగస్టు 01 ( మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్ కుమార్ )**వేములవాడ ఐసీడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకువేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో నాంపల్లి సెక్టర్ అంగన్వాడి కేంద్రం అనుపురం 2 లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ టీచర్ విమల ఉజ్వల ఆద్వర్యంలో గర్భవతులకు బాలంతలకు కిశోర బాలికలకు మరియు మహిళలలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది కార్యకమం నిర్వహిచండం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఏం ఆశా వర్కర్ ఆంగన్వాడి టీచర్లు విమల ఉజ్వల ఏఎల్ఏంఎస్సీ కమిటి సభ్యురాలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గోనడంహౌజరిగింది

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారామృతునికుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆగస్టు01. మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి పట్టణంలోని పద్మశ్రీ నగర్ కాలానికి చెందిన జంగయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్యా ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం సభ్యులు పూరి రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, వెంకటేష్, శేఖర్ తదితరులుహౌపాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ఫీల్డ్ అసిస్టెంట్ల కృతజ్ఞతలు..



**–ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు...**

**ఇల్లంతకుంట,ఆగస్టు 01 (మన ప్రతినిధి):**

ఉపాధి హామీ పథకంలో కీలక భాధ్యతలు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న అనేక సానుకూల నిర్ణయాలు వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్రవ్యాప్తంగా సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జారీ అయిన వివాదాస్పద సర్క్యులర్ నెం.4779ను రద్దు చేయడం ద్వారా ఉద్యోగ భద్రతకు మార్గం సుగమమైందని అభిప్రాయపడ్డారు. తాజా నిర్ణయాల్లో... హెల్త్ కార్డుల మంజూరు,విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా,హాజరు నమోదు కోసం స్మార్ట్‌ఫోన్లు లేదా ల్యాప్‌టాప్‌లు,జీతాల పెంపు,ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయ్‌గా గుర్తింపు, పే స్కేలు వర్తింపు వంటి అంశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర సంఘ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వం పట్ల తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించినందుకు గౌరవ ముఖ్యమంత్రి,రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులపై కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ నిర్ణయాలు ఫీల్డ్ అసిస్టెంట్ల భద్రత,ఆర్థిక స్థిరత్వానికి మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయుసీ జాతీయ అధ్యక్షుడు డా.జి.సంజీవరెడ్డి,ఆర్డీ చంద్రశేఖర్,ఎర్రగాన్ నాగన్న గౌడ్ కు నిర్ణయాల అమలులో చేసిన కృషికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు మంద రాజు,ప్రధాన కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు,వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్గురి రవి తదితరులు మాట్లాడుతూ,ఈ చురుకైన నిర్ణయాలు ఫీల్డ్ అసిస్టెంట్ల భవిష్యత్తును బలోపేతం చేస్తాయని ఆశాభావంహౌవ్యక్తంహౌచేశారు.

## జాతీయ సదస్సులో పాల్గొననున్న యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి..



**ఇల్లంతకుంట,ఆగస్టు 01 (మన ప్రతినిధి):**

రాజ్యాంగంపై సవాళ్లు,దృక్పథాలు,పరిష్కారాలు అనే అంశంపై ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నేడు..ఆగస్టు 2 తారీకు రోజున జరిగే జాతీయ సదస్సులో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ మరియు ఇల్లంతకుంట మండలానికి చెందిన యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి పాల్గొననున్నారు. ఈ సదస్సులో గౌరవ అతిథులుగా కాంగ్రెస్ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ,కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి లీగల్ సెల్ న్యాయవాదులు ఈ మహాసభలో భాగస్వాములవుతున్నారు. ఈ విలక్షణ అవకాశం కోసం రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్, మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా చైర్మన్ ఇరుకుళ్ళ అశ్విన్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులకు కడగండ్ల తిరుపతి హృదయపూర్వక కృతజ్ఞతలుహౌతెలిపారు.

## రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ లో పైరవీలు....

**–జూనియర్ లను వదిలి,సీనియర్ లకు బదిలీ....**

**ఇల్లంతకుంట ఆగస్టు 01 (మన వార్తా ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో 221 మంది విద్యార్థులకు సాంఘికశాస్త్రం బోదిస్తున్న ఉపాధ్యాయురాలిని శుక్రవారం రోజు వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా జిల్లా విద్యాశాఖ,అనంతగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాని విచిత్రం ఏంటంటే అదే మండలంలోని గాలిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 150 మంది విద్యార్థులు కు సోషల్ బోదిస్తున్న రెండు సోషల్ పోస్టుల్లో ఒకరైన జూనియర్ ఉపాధ్యాయుడు,కందికట్కూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కూడా 88 మంది విద్యార్థులకు సోషల్ బోదిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు జూనియర్ ఉన్నారు. ఈ ఇద్దరు ఉపాధ్యాయులు ఇల్లంతకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలి కంటే జూనియర్స్ అయినప్పటికీ కూడా వారిని బదిలీ చేయకుండా,సీనియర్ ఉపాధ్యాయురాలును బదిలీ చేయటం వెనుక జిల్లా విద్యాశాఖ,కలెక్టరేట్ లలో పైరవీలు ఏ విధంగా జరుగుతున్నాయో అర్థం అవుతుంది. వర్క్ అడ్జస్ట్మెంట్ లో సీనియర్స్ ను వదిలి జూనియర్స్ ను మాత్రమే బదిలీ చేయాలి అని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికి కూడా అవేమి పట్టకుండా బదిలీ చేయటం దారుణం అని అంటున్నారు. ఇంకా ముఖ్య విషయం ఏంటంటే ఇల్లంతకుంట జడ్పహెచ్ఎస్ పాఠశాలలో 221 మంది విద్యార్థులు మండలంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న స్కూల్ అయినప్పటికీ కూడా ఇక్కడి నుండి బదిలీ చేయటం దారుణం అంటున్నారు. ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తప్పుడు బదిలీలను నిలిపివేసి,న్యాయపరంగా సీనియర్స్,జూనియర్స్ ను పరిగణలోకి తీసుకుంటూ బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలుహౌకోరుతున్నాయి.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం



**ఆగస్టు 1, జగిత్యాల (మన వార్త ప్రతినిధి సాకేత)** జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీ యు డబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వృత్తి పరంగా ఎన్నో ఒత్తిడిలకు లోనవుతూ అనారోగ్యానికి గురవుతున్న జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం జర్నలిస్టు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంచేందుకు తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు నిర్వహించారు. జిల్లా కార్యవర్గంలో ప్రాతినిధ్యం లేని మండలాల నుండి స్థానిక ప్రెస్ క్లబ్ బాధ్యుల సూచనతో జిల్లా కమిటీ లోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఓటర్ లిస్ట్ లో తప్పులను సవరించి అర్హులైన కొత్త సభ్యులకు సభ్యత్వం ఇస్తూ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని సమావేశంలో తీర్మానించారు. మండల ప్రెస్ క్లబ్బులను బలోపేతం చేయడంతో పాటు గడువు ముగిసిన మండల ప్రెస్ క్లబ్ ల ఎన్నికలు నిర్వహించేందుకు కన్వీనర్లను నియమించి రెండు నెలలలోగా ఎన్నికలు జరిపేందుకు తీర్మానించారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా జిల్లాలోని సీనియర్ జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా జిల్లా యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, లక్ష్మణ్ యాదవ్, టీవీ సూర్యం, ఆదిల్, జిల్లా బాధ్యులు సిరిసిల్ల వేణు గోపాల్, హరికృష్ణ, హైదర్, అల్లే రాము, చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులుహౌపాల్గొన్నారు.

## ప్రస్తుత వాతావరణం డెంగ్యూ దోమల వృద్ధికి అనుకూలం...



**–దోమల నివారణకు చర్యలు చేపట్టాలి...**

**–గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...**

**–వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రత మనందరి ఆరోగ్య బాధ్యత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు డెంగ్యూ దోమల వృద్ధికి అనుకూలంగా మారాయి. ఈ నేపథ్యంలో గృహాలు , కార్యాలయాల పరిసరాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగించి , దోమల సంతానోత్పత్తిని అరికట్టాలని ప్రజలను ఆరోగ్య శాఖ కోరింది.

డెంగ్యూ దోమలు పగటిపూట కూడా కుట్టే అవకాశం ఉన్నందున , కిటికీలు , తలుపులకు దోమ తెరలు అమర్చుకోవాలని , పడకలు , ఉయ్యాలలకు కూడా దోమల వలలు ఉపయోగించాలని సూచించారు. దోమల నివారణ మందులను వాడాలని , ఇంటి పరిసరాల్లోని మురుగునీటి కాలువల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని అధికారులు తెలిపారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకు..గ్యాస్ట్రో ఎంటెరిటిస్ , కామెర్లు , టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల కేసులు కూడా పెరుగు తున్నందున , ప్రజలు మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని ఆరోగ్య శాఖ ఆదేశించింది. భోజనానికి ముందు , తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని , నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినడం పూర్తిగా మానుకోవాలని సూచించింది. గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని , వైరల్ ఫీవర్లు , ఇన్ఫ్లుయెంజా వంటివి గాలి ద్వారా సంక్రమించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నవారితో కరచాలనం చేయకుండా ఉండటం , చేతికి శానిటైజర్లను ఉపయోగించడం , తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు రుమాలు ఉపయోగించడం వంటి ప్రాథమిక దగ్గు నియమాలను పాటించాలిని కౌన్సిలర్ పంగరెక్క స్వామి స్థానిక వార్డు ప్రజలకు సూచించారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రతి వారం 'శుక్రవారం డ్రై డే' ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి , మాజీ కౌన్సిలర్ తంగేళ్లపల్లి శ్రీవాణి , అంగన్వాడీ టీచర్ నాగమణి , కోప్షన్ సబితా గోపాల్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత , అంగన్వాడీ టీచర్ నాగమణి , గొర్రెంకల లక్ష్మి , హామీద్ , జవాన్ నర్సింగరావు , సత్యనారాయణ , వార్డు ఆఫీసర్ సబితా , తేజశ్రీ వార్డు ప్రజలుహౌపాల్గొన్నారు.

## పోలీస్ డ్యూటీ మీట్ ఏర్పాట్లు భేష్ సీపీ



**వరంగల్ ఆగస్టు01(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వరంలో మామునూరు పిటిసి వేదికగా గురువారం ప్రారంభమైన రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్, రోజువ రోజు విజయవంతంగా కొనసాగుతున్నాయి. రెండువ రోజన్కె నేడు డ్యూటీ మీట్‌లో భాగంగా శుక్రవారం బాంబ్ డిస్పోజల్,పోలీస్ జాగిలాలకు సంబంధించి నాలుగు విభాగాలు, కంప్యూటర్,వీడియాగ్రఫీ సైటిఫిక్ ఏయిడ్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ రెండవ రోజున నిర్వహిస్తున్న పోటీలను పర్యవేక్షించడంతో పాటు డ్యూటీ మీట్ ఏర్పాట్లపై ఈ పోటీల్లో పాల్గోన్న పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోగా,డ్యూటీ మీట్ ఏర్పాట్లు బాగున్నాయని ముఖ్యంగా వసతి,భోజన ఏర్పాట్లపై పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ డ్యూటీ మీట్ ఏర్పాట్లను ఏర్పటికప్పుడు పర్యవేక్షించిన అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్,శ్రీనివాస్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్ పోటీలు శనివారం తో ముగుస్తాయని. రేపు సాయంత్రం ఐదు గంటల నుండి జరగబోయే ముగింపు వేడుకలను ముఖ్య అతిధిగా రాష్ట్ర పోలీస్ డీజీపీతో డా. జితేందర్‌తో పాటు, జైళ్ళ విభాగం డీజీపీ డా.సౌమ్య మిశ్రా విశిష్ట అతిధిగా పాల్గొంటారని పోలీస్ కమిషనర్‌హౌతెలిపారు.

## రాజన్న ఆలయంలోని పలు విభాగాలను పర్యవేక్షించిన కార్యనిర్వహణాధికారి..



**వేములవాడ , ఆగస్టు 01 (మన వార్త ప్రతినిధి నందు రావు)** శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం లోని ముఖ్యమైన విభాగాలైన ప్రసాదముల తయారీ విభాగము, ప్రసాద విక్రయ విభాగము, ప్రోటోకాల్ విభాగములను ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రాధా బాయి శుక్రవారం పర్యవేక్షించారు. ప్రసాదములకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత, భక్తుల సమాచార కేంద్ర విభాగంలోని రిజిస్టర్ల నిర్వహణ మరియు ప్రసాద విక్రయ విభాగంలో టికెటింగ్ సిస్టం మున్నగునవి సక్రమంగా నిర్వహణ జరగాలని ఉద్యోగులను సూచించారు. భక్తుల సమాచార కేంద్ర విభాగానికి విచ్చేయు భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రసాదం నాణ్యత లో ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలని, ఉద్యోగులు అందరూ సమయ పాలన పాటించాలనిహాసూచించారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ అప్పయ్య




**హనుమకొండ ఆగస్ట 01(మనవార్త ప్రతినిధి):** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఆకస్మికంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దమ్మ గడ్డను సందర్శించడం అయినది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలలో డ్రైడే కార్యక్రమం జరుగుతున్న తీరును,ఏఎన్ఎం నమోదు,ఎన్ సి డి రీ స్క్రీనింగ్,ఫీవర్ సర్వే జరుగుతున్న తీరు,తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించాలని అంగన్వాడి కార్యకర్తలు కలిసి సమిష్టిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని,సమయపాలన పాటించాలన్నారు. ల్యాబ్ ఫార్మసీలను పరిశీలించడం జరిగింది. వీరి తో పాటుగా డాక్టర్ సంజయ్,డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ రుక్మొద్దీన్,ఎన్ యు హెచ్ఎం కన్సల్టెంట్ ఆర్. వినోద్ కుమార్ సిస్టర్ లు,హెల్త్ అసిస్టెంట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిహాపాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు



**–ఘనంగా లక్ష పుష్పార్చన, సామూహిక వాసవి పారాయణం...**
**గజ్వేల్ ఆగస్టు 01 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్ధిపేట జిల్లా గజ్వేల్ రామాలయంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం పూజలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకములు, గోపూజ, మహిళా మణులతో కుంకుమార్చన , లక్ష పుష్పార్చన మరియు వాసవి అమ్మవారి పారాయణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాద అందజేశారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు గంప శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్,నంగునూరి సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, గోలి సంతోష్,గంగిశెట్టి వెంకటేశం, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, సూర ఆంజనేయులు,సిద్ధి నవీన్, తొడుపునూరి కాశీనాథ్, బచ్చు రవి, కైలాస ప్రశాంత్, రామారావు, రమేష్ ,సిరిపురం సత్యనారాయణ, కొమరవెల్లి శంకరయ్య,ఉప్పల కృష్ణమూర్తి, జగ్గయ్యగారి శ్రీనివాస్, తెరలా రాజు, ఉప్పల శ్రీను, మల్యాల వెంకటేశం, గందె యాదగిరి, నేతి శీను, మల్యాల వెంకటేశం కాపర్తి వైకుంఠం, గంగిశెట్టి నాగమణి జగ్గయ్యగారి లత, తోడుపునూరి శారద, సిద్ధి నాగశ్రీ, అధిక సంఖ్యలో మహిళా భక్తులుహాపాల్గొన్నా

## చిన్న శంకరంపేట ఏపీఎం గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములు...



**చిన్న శంకరంపేట ఆగస్ట 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండల ఐకెపి ఎపిఎంగా రాములు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు, చిన్న శంకరం పేటలో విధులు నిర్వహించిన లక్ష్మీనారాయణ బదిలీపై కొల్చారం మండలానికి వెళ్లడంతో రామాయంపేటలో ఏపీఎంగా విధులు నిర్వహించిన రాములు శుక్రవారం చిన్న శంకరం పేట మండల ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌజన్య, తోపాటు మహిళా మండల సమాఖ్య సభ్యులు కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకుహాసన్మానించారు.

## అటెండెన్స్ కోసం ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఫోటో వాడిన పంచాయితీ కార్యదర్శి సస్పెన్షన్...



**ఆగస్టు 1,జగిత్యాల (మన వార్త ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చందాయ పల్లె గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నటువంటి రాజన్న రోజు విధులకు హాజరు కాలేక అటెండెన్స్ కోసం తాను లేకపోయినా అటెండెన్స్ పడడానికి ఏకంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు వాడి అటెండెన్స్ వేయించుకుంటున్న తరుణంలో అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం వల్ల జగిత్యాల జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి రాజన్న ను సస్పెన్షన్ చేస్తూ జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది . ఈ యొక్క కార్యదర్శుల పనితీరు ఇలా ఉండడం చాలా బాధాకరమని ఇకపైన ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటామని ఇలాంటి తప్పిదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ యొక్క పంచాయతీ కార్యాలయంలోనే కాదు మరికొన్ని కార్యాలయాల్లో కూడా ఇలాంటి వ్యవస్థ జరుగుతోందని కొంతమంది కుర్చీలు బల్లలు ఎదురుగా పెట్టి మరి అటెండెన్స్ లు వేసుకుంటున్నటు వంటి పరిస్థితులు నెలకొన్నాయని వాటిని కూడా పరిశీలనలో తీసుకొని వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని అధికారులు,ప్రజలుహాభావిస్తున్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన యూరియా అధిక ధరలకు అమ్మిన కఠిన చర్యలు తప్పవు...



**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**
**–చిన్న శంకరంపేట**
**ఆగస్టు 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించిన యూరియాను అధిక ధరలకు అమ్మిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ హెచ్చరించారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఎరువులు పురుగుల మందుల విక్రయానికి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఎన్ని ఎరువుల గోడౌన్లు ఉన్నాయి విక్రయ కేంద్రాల్లో విధిగా స్టాక్ బోర్డు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నామని కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించిన యూరియాను అధిక ధరలకు అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లాలో ప్రస్తుత వానకాలం సీజన్ పంటల సాగు కోసం రైతులకు అవసరాలకు సరిపడా యూరియా ఎరువులు నిలువ అందుబాటులో ఉన్నాయని తెలిపారు, ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల విక్రయాలు జరపాలని ఆయన దుకాణదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులుహాపాల్గొన్నారు

## ఆగస్టు 7న వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహా గర్జన



**– పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయండి...**
**– ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇన్చార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ పిలుపునిచ్చారు...**
**ఎల్కతుర్తి ఆగస్టు1 (మన వార్త ప్రతినిధి )**
ఈనెల 7న హసన్పర్తి మండలం లోని చింతగట్టు క్రాస్ దగ్గర ఎన్టీఆర్ గార్డెన్లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్లను పెంచాలని డిమాండ్తో జరుగుతున్న జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇంచార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశం లో అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైన వికలాంగుల , వృద్ధుల , వితంతువుల , ఒంటరి మహిళల , చేనేత , బీడీ , గీత కార్మికుల పెన్షన్లు పెంచుతామని రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగిందని. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామని అడ్డూరి అనిల్ మాదిగ ఎల్కతుర్తి మండల ఎమ్మార్పీఎస్ పక్షాన హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ పెన్షన్లు తీసుకునే వారికి వికలాంగులు అయితే 4000 పెన్షన్ ఉంటే 6000 చేస్తానని వృద్ధులు , వితంతువులు , ఒంటరి మహిళలు , చేనేత , బీడీ , గీత కార్మికులకు 2000 ఉన్న పింఛన్లు 4000 చేస్తామని నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తే మేము అధికారంలోకి వచ్చిన నెల నుండి పెన్షన్లు పెంచి ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటికీ ఒక్క రూపాయి పెన్షన్ పెంచకపోగా నాలుగు నెలల పెన్షన్ ఎగ్గొట్టాడని మరియు పెన్షన్ దారులను నమ్మించి మోసం చేశాడని అన్నారు. పెన్షన్లు పెంచి ఇచ్చే వరకు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామని దానిలో భాగంగానే ఈనెల 13న చలో హైదరాబాద్ లక్షలాది మందితో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన ఉంటుందని. దాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 7న హసన్పర్తి మండలంలోని చింతగట్టులో గల ఎన్టీఆర్ గార్డెన్లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామని ఆ యొక్క సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి పెన్షన్ దారులతో మాట్లాడతారని కావున హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి వందలాదిగా వికలాంగులు , వృద్ధులు , వితంతువులు , ఒంటరి మహిళలు , చేనేత , బీడీ , గీత కార్మికులు పెన్షన్ దారులు , మరియు కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులు అందరూ హసన్పర్తి మండలంలోని చింతగట్టు ఎన్టీఆర్ గార్డెన్లో జరుగు జిల్లా మహాసభకు విచ్చేసి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, విహెచ్పిఎస్ నాయకులుహాపాల్గొన్నారు.

## సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా అవగాహన...




**చిన్న శంకరంపేట ఆగస్టు 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటిని ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సామూహిక చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు, గ్రామంలో విద్యార్థులచే ఊపిరితిత్తుల క్యాన్సర్ పై చైతన్యం కల్పిస్తూ ఊపిరితిత్తుల క్యాన్సర్ ను జయించండి ఆరోగ్యంగా జీవించండి అంటూ నినాదాలు చేస్తూ గ్రామ ప్రవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు, అదేవిధంగా ఎరువులు పురుగు మందులు వాడి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి అనురాధ, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది రాజ్యలక్ష్మి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తో పాటు కమ్యూనిటీ మొబిలైజర్ కావ్య, ప్రాజెక్టు సమన్వయకర్త గౌతమ్, ఎం ఐ ఎస్ నిపుణురాలు ప్రగ్యా సిరి, విజయ రాఘవేందర్ మణిదీప్ విక్రాంత్ చాంద్బాషా నిఖిలేష్ కుమార్ తదితరులుహాపాల్గొన్నారు,

# వైశ్య భవన్ లో ఘనంగా సామూహిక కుంకుమార్చన...



**రామాయంపేట ఆగస్టు 1 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
శ్రావణ మాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని ఆర్య వైశ్య భవనం లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమానికి హైకోర్టు న్యాయవాది మౌనిక సంకర ముఖ్యఅతిథిగా హాజరై వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సామూహిక కుంకుమార్చన%శ్రీశీ% స్థానిక మహిళలతో కలిసి ఆమె పాల్గొన్నారు,.అనంతరం ఆమె మీడియా సమావేశం నిర్వహించి అన్య మతస్తుల దాడులు హిందూ దేవాలయాల పైన హిందువుల పైన చేస్తున్నటువంటి వారిని పట్టుకోవడంలో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని ఆమె మండిపడ్డారు..ఆలయ పరిరక్షణ హిందూ మహిళలకు అప్పగిస్తే మేము ఆలయంలను దత్తత తీసుకొని కాపాడుకుంటామని ఆమె పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బసత్యం, శిశుమందిర్ ప్రిన్సిపల్ కవిత,లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్ రావు, ఏలూరు రవి,భూమా మల్లేశం, గోపిశెట్టి అనంతలక్ష్మి బొమ్మెర్ల లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఇంద్రమ్మ ఇండ్లు. రేషన్ కార్డుల జాతర



**ఆగస్టు01. మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతోనే గ్రామల అభివృద్ధి సాధ్యం తలకొండపల్లి మండల కేంద్రం లోని గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది అని రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూగత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని,ప్రజా ప్రభుత్వం లో స్థానిక ఎమ్మెల్యే నారాయణ రెడ్డి సహకారంతో కొత్త రేషన్ కార్డులు మంజురు ,రేషన్ కార్డులు వున్న వాళు వారి పిల్లల పేర్లు చేర్పించుటకు అవకాశం కల్పించడం జరిగిందని.నేటిప్రజాప్రభుత్వంలోఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ సన్న బియ్యం తో గ్రామాల్లో పండగ వాతావరణంనెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మాజీ వార్డ్ సభ్యులు అశోక్ బాబు, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఎం.డి.ఆరిఫ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శరత్, నాయకులు, గ్రామస్తులు,విష్ణు, శ్రీశైలం ,సంపత్,మల్లేష్, సయ్యద్ హసిప్ , శ్రీశైలం, కారొబార్.చంద్రకళ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది



**-వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి....**
**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి ఆగస్టు 1 :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేఘారెడ్డి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అధికారంలో ఉన్న పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించలేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసి,దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత తమ పార్టీకి దక్కుతుందని అన్నారు.అలాగే ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని,ప్రజలకు ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు,ప్రజా ప్రతినిధులు,రేషన్ కార్డుల లబ్ధిదారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రవణం రెండవ శుక్రవారం ప్రత్యేక పూజలు..



**జమ్మికుంట, ఆగస్టు( మన వార్త ప్రతినిధి):**
శ్రావణ మాస రెండవ శుక్రవారం పట్టణంలోని పలు దేవాలయాలలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా అతి పురాతణమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మలగుడి లో భక్తులు, మహిళలు మరియు అన్నపూర్ణ సేవా సమితి ,భవాని భజన మండలి మహిళలు అమ్మ వార్లకు ఒడి బియ్యం సమర్పించారు. అమ్మవారికీ ప్రీతి పాత్రమైన కదంబ పుష్పాలతో అమ్మవారికి అష్టోత్తరంతో కదంబ పుష్పాలు సమర్పించారు. మహిళలు లలితా సహస్ర నామ స్తోత్రం మరియు విష్ణు సహస్రనామం మరియు శివ చాలీసా పారాయణం అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు. తదనంతరం భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ తీర్థ ప్రసాదహావితరణహాచేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ఇంద్రానగర్ కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండండి :మైనార్టీ నాయకులు షాకేర్



**కల్వకుర్తి.ఆగస్టు01. మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని 21 వ వార్డు ఇంద్రానగర్ కాలనీలో కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఇంద్రానగర్ యువ నాయకులు షాకేర్ గారు ఇంద్రానగర్ కాలనీలో సీజనల్ వ్యాధులపట్లప్రజల్లోఅవగాహన కల్పించడం కోసం వచ్చిన అధికారులతో ఇంద్రానగర్ కాలనీతిరుగుతూ ఇంద్రానగర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ తమ తమ ఇండ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిలువలు ఉన్నచోట దోమలు గుడ్లు పెడతాయని అవి పెరిగి దోమలు ఎక్కువగా వ్యాపించి మనుషులను కుట్టడం ద్వారా మలేరియా. టైఫాయిడ్. వారిన ఇంద్ర నగర్ కాలనీవాసులు పడే అవకాశం ఉందని ఈరోజు ఇంద్రానగర్ కాలనీ 21 వార్డులోని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రానగర్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# అఖిల భారత ఓబీసీ 10 వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, ఆగస్టు 01( మన వార్త ప్రతినిధి)**
ఇల్లందకుంట మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అఖిలభారత ఓ బి సి 10 వ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 7న గోవా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యులు బిపి మండల్ డే సందర్భంగా అఖిల భారత ఓబీసీ 10 వ మహాసభ నిర్వహించడం జరుగుతుందని, ఇల్లందకుంట మండలంలో నీ బీసీ సంక్షేమ మరియు బీసీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభ ను విజయ వంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మొత్కూరి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కారింగుల రాజేందర్, ప్రధాన కార్యదర్శి జంపాల రితేష్, కోశాధికారి చింతల కౌశిక్, తోట రాజు,గుండారపు సాయి, మురహరి రాజు, సమ్మెట రామక్రిష్ణ, రౌతు రాజు, నల్లగొండ రాజు, బోయ చంద్రయ్య, మధుకర్, గోవర్ధన్, శ్రావణ్, రాజు, రవీందర్, శ్రీకాంత్, వంశీ, హరిక్రిష్ణ, రమేష్ లుపాల్గొన్నారు.

# భీమారం పాఠశాలలో విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ




**-విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి...**
**-ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాన్**
**హాసన్ పర్తి ఆగస్టు 01(మనవార్త ప్రతినిధి ):** హాసన్పర్తి మండలం భీమారం ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 8వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ శుక్రవారం హైదరాబాదుకు చెందిన మార్క సురేష్ మరియు మార్క నవత పాఠశాలలోని విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ చేశారు. హైదరాబాదుకు చెందిన మార్క సురేష్ సివిల్ ఇంజనీర్ గా పనిచేస్తూ,తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఇంజనీరుగా ఎదిగానని,విద్యార్థులందరూ చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని,భవిష్యత్తులో గొప్ప స్థాయిలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.శ్రీనివాస ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల అవసరాలను తీర్చడానికి తాము కృషి చేస్తున్నామని పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతో పాటు వారి ఇతర సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ, భవిష్యత్తులో గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ బైరాన్ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి మరియు 2 పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీదేవి,శ్రీధర్,సరోజ,సల్మా సుల్తానా,మస్రత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మండలంలోని రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు....



**వేములవాడ ఆగస్టు 01 ( మన వార్త ప్రతినిధి )**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములవాడ మండలంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల సంఖ్య 2936 గాను శుక్రవారం 738 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 52 మంది విద్యార్థులను వివిధ పరీక్షల నిమిత్తమై ఏరియా ఆసుపత్రి వేములవాడకు, మరికొందరిని జిల్లా ఆసుపత్రి సిరిసిల్లకు రెఫరల్ చేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు అందరికీ ఆరోగ్య సంరక్షణ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వేశ్వర్, డాక్టర్ లహరి, డాక్టర్ మధు ప్రవచిని, డాక్టర్ సాయి వైష్ణవి, ఎం.ఎల్.హెచ్.పి లు ప్రసూన, సుజాత, మహతి, శైలజ, ఆరోగ్య పర్యవేక్షకులు సత్య వేద, ఝాన్సీ మని,రాజయ్య,గంగమ రాజు, మరియు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# దసరా బరిలో మాస్‌జాతర..?




రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మాస్‌జాతర' ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది. బ్యాలెన్స్‌గా ఉన్న పాటను తెరకెక్కించారు. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. తొలుత ఈ చిత్రాన్ని ఆగస్ట్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు. తాజా సమాచారం ప్రకారం దసరా బరిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారని తెలుస్తున్నది. అంటే అక్టోబర్‌లో మొదటివారంలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొస్తుంది. రవితేజ శైలి మాస్ అంశాలతో రూపొందిన ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందించారు. అయితే ఈ సినిమా విడుదల విషయమై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# దీపావళికి శ్రీలీల సినిమా..!



ప్రస్తుతం బాలీవుడ్‌లో శ్రీలీల ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకుడు. ఈ ఏడాది దీపావళికి సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ గతంలో ప్రకటించారు. అయితే.. తాజాగా ఈ సినిమాను ఈ ఏడాది విడుదల చేయడం లేదంటూ దర్శకుడు అనురాగ్ బసు పెద్ద బాంబ్ పేల్చారు. అనురాగ్ నుంచి ప్రకటన రాగానే.. బీటౌన్ మీడియా ఈ సినిమాపై తోచిన రీతిలో కథనాలు అల్లేశాయి. ఈ సినిమా కథతో రీసెంట్ బ్లాక్‌బస్టర్ 'సయారా' కథ పోలి ఉ ండటంతో కథలో మార్పులు చేర్పులు చేస్తున్నారని, అందుకే ఆలస్యం అవుతున్నదని ఓ కథనం విపరీతంగా వైరల్ అవుతున్నది. దీనిపై మళ్లీ అనురాగ్ స్పందించారు. "సయారా' కథకూ మా కథకూ పొంతనే లేదు. హీరో కార్తీక్ ఆర్యన్ డేట్స్ ప్రాబ్లమ్ వల్లే సినిమా విడుదలను వచ్చే ఏడాదికి వాయిదా వేశాం. ఇప్పటికే షూటింగ్ 40 శాతం పూర్తయింది. మిగతా పార్ట్‌ని త్వరలోనే పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చిలో సినిమాను విడుదల చేస్తాం.' అని అనురాగ్ బసు తెలిపారు . ఏదేమైనా బాలీవుడ్‌లో శ్రీలీల చేస్తున్న తొలి సినిమా ఇలా వాయిదా పడటం ఆమె అభిమానుల్ని బాధకు గురిచేస్తున్నది. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో పవన్‌కల్యాణ్‌కు జోడీగా 'ఉస్తాద్ భగత్‌సింగ్', తమిళంలో 'పరాశక్తి' చిత్రాల్లో నటిస్తున్న విషయం తెలిసిందే.

# దివ్యకు ఘన స్వాగతం



ఇటీవలే ముగిసిన ఫిడే మహిళల ప్రపంచకప్‌లో కోనేరు హంపిని ఓడించి చాంపియన్‌గా నిలిచిన 19 ఏండ్ల దివ్య దేశ్‌ముఖ్.. గురువారం తన స్వస్థలమైన నాగ్‌పూర్‌కు చేరుకుంది. జార్జియా నుంచి ముంబైకి వచ్చిన ఆమె.. అక్కడ్నుంచి నాగ్‌పూర్ విమానాశ్రయానికి చేరుకోగానే దివ్య బంధువులు, అభిమానులు పెద్దఎత్తున వచ్చి ఆమెకు స్వాగతం పలికారు. తన విజయంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందని ఆమె ఈ సందర్భంగా తెలిపింది.

# ప్రాణమిత్రుల ప్రయాణం




ప్రస్తుతం టాక్ ఆఫ్‌ది ఇండస్ట్రీగా మారిన వెబ్ సిరీస్ 'మయసభ: రైజ్ ఆఫ్ ది టైటాన్స్'. దేవకట్టా, కిరణ్ జయకుమార్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు విజయకృష్ణ లింగమనేని, శ్రీహర్ష నిర్మాతలు. ఈ నెల 7 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ సోనీ లివ్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. హీరో సాయిదుర్గతేజ్ ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి, ట్రైలర్‌ని లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. 'ఇదో అందమైన ఊహ. ఇద్దరు ప్రాణమిత్రుల ప్రయాణమే ఈ కథ. పరిస్థితుల వల్ల వారిద్దరి మధ్య ఏర్పడిన దూరం ఏంటి? అనే కాన్సెప్ట్‌తో ఈ సిరీస్ తీశాం. ఏపీ రాజకీయాల గురించి నిర్మాత శ్రీహర్ష నాదగ్గరకు వచ్చి మాట్లాడటంతో ఈ ప్రాజెక్ట్ మొదలైంది. ముందు మూడు భాగాలుగా సినిమాకోసం కథ రాశాను. బడ్జెట్ దృష్ట్యా మళ్లీ ఆ కథను సిరీస్‌గా మార్చి రాశాను. ఈ కథ అనుకున్న వెంటనే ముందు నాకు గుర్తొచ్చిన నటుడు ఆది. ఆదిని మ్యాచ్ చేసేందుకు చైతన్య చాలా కష్టపడ్డారు. ఈ ప్రాజెక్టు కోసం 264మంది కొత్తవాళ్లను తీసుకున్నాం. సాంకేతికంగా కూడా అద్భుతంగా ఈ సిరీస్ ఉంటుంది.' అని దర్శకుడు దేవ కట్టా తెలిపారు. ఇంకా సోనీ లివ్ బిజినెస్ హెడ్ ధనీష్ కాంజీ, హీరోలు ఆది పినిశెట్టి, చైతన్యరావ్, నిర్మాతలు శ్రీహర్ష, విజయకృష్ణ లింగమనేని, చరితా వర్మ, దివ్యా దత్తా, శ్రీకాంత్ అయ్యంగార్, రవీంద్ర విజయ్, డీవోపీ సురేశ్, సంగీత దర్శకుడు శక్తికాంత్ కార్తీక్, సహ దర్శకుడు కిరణ్ కూడా మాట్లాడారు.

# నాలుగు వేదికల్లో ప్రో కబడ్డీ లీగ్

# ఏడేండ్ల తర్వాత వైజాగ్ ఆతిథ్యం



ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ షెడ్యూల్ వచ్చేసింది. ఆగస్టు 29 నుంచి అక్టోబర్ 23 దాకా (లీగ్ దశ) జరుగబోయే ఈ మెగా ఈవెంట్ దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో అభిమానులకు కబడ్డీ మజాను అందించనుంది. ఈ మేరకు పీకేఎల్ నిర్వాహకులు షెడ్యూల్‌ను విడుదల చేశారు. విశాఖపట్నం, జైపూర్, చెన్నై, ఢిల్లీ వేదికలుగా ఈ టోర్నీ జరుగనుంది. ఏడేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ టోర్నీకి వైజాగ్ ఆతిథ్యమివ్వనుంది. వైజాగ్‌లో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 11 వరకు, జైపూర్‌లో సెప్టెంబర్ 12 నుంచి 28 దాకా, చెన్నైలో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 12 వరకు జరుగనున్న ఈ టోర్నీ.. ఢిల్లీలో అక్టోబర్ 13 నుంచి 23 దాకా జరుగుతుంది. ప్లేఆఫ్స్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను త్వరలో వెల్లడించనున్నారు. ఇక ఆగస్టు 29న తెలుగు టైటాన్స్.. తమిళ్ తలైవాస్‌తో టోర్నీ అధికారికంగా ప్రారంభమవనుంది. డిఫెండింగ్ చాంపియన్స్ హర్యానా స్టీలర్స్.. ఆగస్టు 31న బెంగాల్ వారియర్స్ మ్యాచ్‌తో టైటిల్ వేటను మొదలుపెట్టనున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com